ఆర్యాపురం బ్యాంకును రక్షించుకోవాలి...

- సహకార బ్యాంకులను పరిరక్షించడంలో కమ్యూనిస్టులది ఎనలేని కృషి
- ఎన్నికలు లేకుండా పాలకమండలిని ఏకగ్రీవం చేసుకుందాం
- అఖిలపక్ష పార్టీల నిర్ణయం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర సహకార చరిత్రలో రాజమండ్రి కు విశిష్టమైన స్థానం ఉందని 118 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్యపురం కోపరేటివ్ బ్యాంకు ను అన్ని వర్గాల వారు రక్షించుకోవాలని ఖాతాదారులకు మెరుగైన సేవలక్ష్యంతో నూతన పాలకమండలి ఏర్పడాలని ,ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం చేసుకోవాలని అఖిలపక్ష ప్రజా సంఘాలు నిర్ణయించాయి. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆర్యపురం బ్యాంకు పరిరక్షణ ధ్యేయంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి మాజీ బ్యాంకు డైరెక్టర్ డాక్టర్ లంక సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముందుగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తొలి పలుకులు చేస్తూ ఎందరో మహానుభావులు ఆర్యాపురంబ్యాంకు సారథ్యం వహించారని వారందరూ రాజకీయాలకు అతీతంగా బ్యాంకును తీర్చిదిద్ది ఎన్నో సంస్కరణలు చేశారని ఆయన కొనియాడారు. అలాంటి చరిత్ర గల ఆర్యపురం బ్యాంకు ఎన్నికలు జులై 20న జరుగుతున్నాయని, నగర ప్రజానీకం ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం చేసుకోవాలని కోరుతుందని, ఆర్యాపురం బ్యాంకు పరిరక్షణ ధ్యేయంగానే ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని మధు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు రూడ చైర్మన్ వైసీపీ రాష్ట్ర నాయకులు రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఆర్య పురం బ్యాంక్ 78,000 సభ్యత్వంతో అగ్రస్థానంలో ఉం దని అలాంటి బ్యాంకును రక్షించుకోవడానికి అన్ని రాజ కీయ పార్టీల ప్రతినిధులు పాలకమండలిలో ఉండాలని ఆయన కోరారు. డాక్టర్ లంక సత్యనారాయణ మాట్లా డుతూ ఆర్యపురం బ్యాంక్ నేడు అభివృద్ధి చెందిందంటే ఒకప్పుడు సీపీఐ వేసిన పునాదినని ఆయన అన్నారు. నీతి నిజాయితీలతో బ్యాంకు కార్యవర్గం ఉండేదని నేడు దాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. జూలై 11 నుండి నామినేషన్లు ప్రారంభం అవుతాయని 12న స్క్రూటినీ 13న విత్డ్రాలు జూలై 20న ఎన్నికలు ఉంటాయని అన్ని రాజ కీయ పార్టీలు కలిసి ఏకగ్రీవంగా ఏర్పడితే ఆర్యపురం బ్యాంకు ఎన్నికల ఖర్చు తగ్గుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీకార్యదర్శి, నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ , బోడా వెంకట్ లు మాట్లాడుతూ ఆర్యపురం బ్యాంక్ గొప్ప ఔనత్యం కలదని ఖాతాదారులను కాపాడుకో వాలని వారన్నారు అఖిలపక్షం కమిటీగా ఏర్పడి నగరంలో అధికార ప్రతిపక్ష బ్యాంకు చైర్మన్గా పోటీ చేసే ఆశావాదులు దగ్గరికి వెళ్లి ఎన్నికలు లేకుండా ఏకాగ్రీవంగా చేయడం కోసం ప్రయత్నాలు చేయాలన్నారు. సీపీఎం నగర కార్యదర్శి పవన్ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థ సామా న్యులకు అందుబాటులో ఉండాలని, కానీ నేడు పాలకులు సహకార బ్యాంకింగ్ పై నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జాంపేట బ్యాంక్ డైరెక్టర్ , ప్రముఖ కళా ఖారుడు మహంతి లక్ష్మణరావు మాట్లాడుతూ 1967లో 500 రూపాయలు నష్టం తో ఉన్న ఆర్యపురం బ్యాంకును 1100 కోట్లు అభివృద్ధికి వచ్చిందంటే దాంట్లో కమ్యూని స్టులు పాత్ర ఉందని ఆయన అన్నారు.

రానున్న కాలంలో మోదీ విధానాలతో సహకార బ్యాంక్ను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తార న్నారు. మాజీ బ్యాంక్ డైరెక్టర్ కొవ్వూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోపరేటివ్ వ్యవస్థలో రాజకీయ ప్రమేయం ఉండకూడదని ఏ అధికార పార్టీ ఒత్తుళ్లు చేయకూడదని బ్యాంకు లావాదేవీల్లో వారు తలదూర్చకూడదని వార న్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీ నర్ కొండ్రపు రాంబాబు మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ చైర్మన్లు అంటే గౌరవంగా ఉండేదని ఇప్పుడు అధికార పార్టీ నామినేటెడ్ పోస్టుల్లాగా తయారైందని ఆయన చెప్పారు ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, వైసీపీ నాయకులు, నరవ గోపాలకృష్ణ, బెజవాడ రంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తారకేష్, బాబి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు స్వామి, డాక్టర్ దేవత సుధాకర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సప్పరవణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్, పేపర్ మిల్లు ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు రామారావు, రామకృష్ణ, భద్ర రావు, సిపిఐ నాయ కులు వానపల్లి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, జట్లు సంఘం అధికార బాడీ పి దేవుడు బాబు, కే అప్పల నాయుడు, దుర్గాప్రసాద్ స్టాలిన్ పాల్గొన్నారు

బీఎస్పీ రాష్ట్ర ఇన్చార్జ్ సిద్ధార్థ్ను కలసిన సూర్యసందీప్

విశాలాంధ్ర - కొవ్వూరు : విజయవాడలో జరిగిన బహుజన సమాజ్ పార్టీ స్టేట్ కమిటీ మీటింగ్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతనంగా ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన అశోక్ సిద్ధార్థకు కొవ్వూరు నియోజకవర్గ అధ్య క్షులు గూడా సూర్య సందీపు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్సిద్ధార్థ్ రాను న్న కాలంలో పార్టీని ఎలా ముందుకు నడపాలి, కొవ్వూరులోబీఎస్పీ పార్టీని ఏ విధంగా ముందుకు నడపాలని సలహాలు సూచనలు ఇచ్చారని తెలిపారు.

7న నల్లమిల్లికి సన్మానం

విశాలాంధ్ర - అనపర్తి : కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం, గ్రామ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యేగా అనపర్తి నుండి విజయం సాధించిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని వచ్చేనెల 7వ తేదీన ఘనంగా సత్కరించనున్నట్లు సంఘ అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి, యువజన అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం తెలిపారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి గౌరవానికి చేస్తున్న సన్మాన కార్యక్రమంగా భావించి పార్టీలకతీతంగా రెడ్డి సోదరులంతా విచ్చేసి విజయవంతం చేయాలని త్రినాధ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి మల్లిడి సూరారెడ్డి, గౌరవ అధ్యక్షులు చింతా గోపాలకృష్ణారెడ్డి, పడాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, గుడిమెట్ల కల్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అందరూ పాల్గొనండి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు

విశాలాంధ్ర - అమలాపురం : నేటి నుండి పింఛన్ల పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని అధ్యక్షుడు యాళ్ల దొరబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు అందరూ విధిగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

డ్రైనేజీ వ్యవస్థకు చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర - సీతానగరం: డ్రైనేజీ వ్యవస్థను వెంటనే బాగు చేసే చర్యలు తీసు కోవాలని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. మండ లంలోని సింగవరం గ్రామ పంచాయితీ పరిధి లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలుసుకొని ఆదివారం ఆకస్మికంగా గ్రామంలో పర్యటించారు. దీనిలో భాగంగానే వ్యాధుల బారిన పడిన వారిని పరామర్శించి వారి కుటుంబాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ ఇంత దారుణంగా ఉంటే అధికారుల నిర్లక్ష్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడడం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని అలాగే తనతో పాటు అధికారుల బాధ్యత అని అన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ సంగణ చిన పోసియ్య, ఎంపిడిఓ కృష్ణ ప్రసాద్, వైద్య అధికారి డాక్టర్ చైతన్య, అర్ డబ్ల్యూ ఎస్ జె ఈ అవినాష్, కార్యదర్శి వీరేంద్ర, కూటమి పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

గ్రంథాలయాలు కొనుగోలు చేసిన పుస్తకాల బకాయిలను వెంటనే చెల్లించాలి

జిల్లా అరసం అధ్యక్షులు పడాల వీరభద్రరావు డిమాండు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఉభయ తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథాలు (పుస్తకాలు) కొనుగోలు చేసిన రూ.1.22 లక్షల బకాయిలను వెంటనే చెల్లించాలని తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచ యితల సంఘం (అరసం) అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఒక ప్రకటనలో డిమాం డ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన, పెడచెవిని పెట్టి, నిర్లక్ష్యం చేసి బకాయిల సొమ్ము ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆరో పిం చారు. విజయనగరం, అనంతపురం, గుంటూరు, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లా లకు రూ.3.34లక్షల బకాయిలు ఉండగా, ఒక్క తూర్పుగోదావరి జిల్లాకు రూ. 1.22 లక్షల బకాయి ఉందన్నారు. బకాయిల సొమ్ములు చెల్లించకపోవడం వల్ల గ్రంథాల ప్రచురణలు మందగిస్తాయని దానివల్ల సమాజం మనుగడకే నష్టం వాటి ల్లుతుందని ఆయన హెచ్చరించారు. పన్నుల రూపంలో గ్రంథాలయ సెస్సుగా వసూలు చేస్తున్న సొమ్ము గ్రంథాలయ సంస్థకు చేరకుండా దారి మళ్ళిస్తున్నారని, గ్రంథాలయాల పేరుతో వసూలు చేసిన సెస్సు సొమ్ము గ్రంథాలయ సంస్థలకు చేరేటట్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వీరభద్రరావు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యయోధుడు రమణయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర - యానాం : స్వాత్రం త్య సమరయోదుడు దడాల రమణయ్య (రఫేల్)కు అధికారులు, నాయకులు ఆది వారం ఘనంగా నివాళులు అర్పించా రు. స్థానిక పరిపాలనా ధికారి కార్యాల యం ఎదురుగా ఉన్న ఆయన విగ్రాహా నికి యానాం పరిపాలనాధికారి ముని స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో యానాం సమచార శాఖ అధికారి కెవిఎల్వి ప్రసాద్, ఎస్ఐ రమణమూర్తి, గోఫినాద్, శివ పాల్గొన్నారు.

జిల్లాలో 2,44,302 మందికి పింఛన్ పంపిణీ

- టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా...
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జూలై 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి నెలకు వెయ్యి చొప్పున పెంచిన 3 వేలు కలుపుకొని జూలై మాసంలో అందించే 4 వేలతో మొత్తం రూ.7 వేల రూపా యల లబ్ధిదారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దనే అందిం చడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృ తిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణం యర్నగూడెం రోడ్డులో గల ఆనంద్. ఇన్ హెూటల్ సమావేశ మందిరంలో మంత్రి కందుల దుర్గేష్ పాత్రికేయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జూలై ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారు లకు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు రు. 3 వేలు కలుపుకొని జూలై మాసంలో అందించే 4 వేలతో మొత్తం రూ.7 వేల రూపాయల లబ్ధిదారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే లబ్ధి దారుల ఇంటి వద్దనే అందించడం జరుగుతుం దన్నారు. అన్ని రకాల పెన్షన్లు జులై 1వ తేదీనే నూరు శాతం అందించే విధంగా చర్యలు చేపట్టా మన్నారు. ఏవైనా కొన్ని మిగిలితే మరుసటి రోజు అందిస్తామని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు(వికలాంగులు) గతంలో రూ. 3 వేల నుంచి రూ. 6వేలు చేసామన్నారు. పెంచిన పెన్షన్లతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ జిల్లాలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలి పారు. మంత్రిగా తాను నిడదవోలు నియోజక వర్గం గోపవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు అవుతానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరమైన అంశాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే పోలవరం అంశానికి సంబంధించి శ్వేత పత్రాన్ని విడుదల చేశారని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని కాంక్షించే ఈ ప్రభుత్వం త్వరలో రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు బాధ్యతల చేపట్టిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టును పరిశీ లించారు.ఎక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసేందుకు అంత ర్జాతీయ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలిం చేందుకు ఏర్పాట్లును ప్రభుత్వం చేస్తుందన్నారు. నిడదవోలు పట్టణంలో ఉన్న సామాజిక ఆసు పత్రిని ప్రస్తుతం ఉన్న 30 పడకలు నుంచి 100 పడకలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిం దని, ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శితో సంప్రదించమన్నారు. గోదావరి జలాలు ద్వారా నిడదవోలు పట్టణానికి తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా తన చర్యలు చేపడతామ న్నారు. నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్స్ అభివృద్ధిపై ఇప్పటికే సంబంధిత మంత్రులతో చర్చించినట్లు మంత్రి తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా..

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రం లో దేశంలో ఏ ఏ ప్రాంతాలు టూరిజంలో బాగా అభివృద్ధి చెందాయో అక్కడ ఉన్న పరిస్థితులు అవగాహన చేసుకుని మన ప్రాంతంలో ఆ దిశగా టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూర్తుందన్నారు. మీడి యా సమావేశంలో స్థానిక నాయకులు కొమ్మిన వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

వలంటీర్లు అవసరం లేదు

-పింఛన్ల పంపిణీలో నాయకులు పాల్గొనాలి : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజల ఆర్తనాదాలు పట్టించుకునే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అన్నార్తుల కోసం అన్న ఎన్టీఆర్ వృద్ధులకు రూ.30 పెన్షన్ను ప్రవేశపెడితే ఈనాడు 3 వేల రూపాయల పెన్షన్ను 4 వేల రూపాయలకు పెం చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. సంక్షేమమే మా బ్రాండ్ అని చెప్పుకున్న గత ప్రభుత్వం రూ.2 వేలు పెన్షన్ను ఐదేళ్లలో వెయ్యి రూపా యలు పెంచారన్నారు. కానీ చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి సంక్షమం అంటే ఇదని నిరూపించార న్నారు. ఆలాగే వికలాంగులకు ఒకేసారి 3 వేలు పెంచి రూ.6 వేలు రూపా యలు, మంచానికి పరిమిత మైన వారికి రూ.15 వేలు రూపాయలు, డయాలసిస్ పేషంట్స్ 5 వేలు నుండి 10 వేలుకు పెంచి అందిస్తున్న ఘన త చంద్రబాబుదేనన్నారు. సంక్షే మం అంటే చంద్రబాబుదే, అని కొనియాడారు.

ఈ నెల పెన్షన్లకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,408 కోట్ల నిధులు ఒక్కసారిగా ఏర్పాటు చేశారని, ఆ నిధులు సచివాలయాలకు చేరాయన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజా ప్రతినిధులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు.

వలంటీర్లకు చంద్రబాబు ఇస్తానన్న రూ.10 వేలు రూపాయలు పారిశుధ్య కార్మికులకు ఇస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కొంత మందికి పని కల్పించడంతో పాటు గ్రామాలు పారిశుధ్యం నుండి బయటపడతాయన్నారు. ఐతే ఈ విషయాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నా అభిప్రాయాన్ని తెలియజేస్తానన్నారు. ఈ సమా వేశంలో టీడీపీ నాయకులు ఎస్వీఎస్ అప్పల రాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, గాజిగం సత్తిబాబు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో వెనుతిరిగి ఘటన

విశాలాంధ్ర - రాజానగరం : జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన పి.ప్రశాంతి ఆదివారం ఆకస్మికంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి విచ్చేశారు. అయితే ఆదివారం సెలవుదినం కావడంతో ఆ సమయంలో ఉద్యో గులు ఎవ్వరూ లేక పోవడంతో కార్యాలయానికి తాళం వేసి ఉంది. దీంతో తాళం వేసి వున్న కార్యాలయం ఫొటో సెల్ఫోన్లో తీసుకుని వెంటనే వెనుదిరిగారు.అయితే ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని తహసీల్దారు కార్యాలయం ఉన్నా గాని అటువైపు వెళ్లలేదు. అక్కడ కూడా ఆ సమ యంలో చిరుద్యోగులు మాత్రమే ఉన్నారు. విధి నిర్వహణలో భాగంగా రంగంపేట మండలం, అచ్యుతాపురంకు వెళ్లిన ఆమె తిరిగి వస్తూ మార్గ ంమధ్యలో రాజానగరం మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చారు. సోమవారం నిర్వ హిం చే సామాజిక పింఛన్లకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడేందుకు ఆమె వచ్చివుండ వచ్చని భావిస్తున్నారు.

ఓడలరేవు తీరంలో సముద్రపు కోత

ఓఎన్ జీసీ గోడను తాకిన సముద్రం బెంబేలెత్తిపోతున్న జనం

విశాలాంధ్ర - అమలాపురం,అల్లవరం : అల్లవరం మండలం ఓడల రేవు తీరంలో సముద్రం విపరీతమైన కోతకు గురవుతోంది. కొంతకాలంగా కోతకు గురవుతున్నా ఇటీవల కాలంలో సముద్రం నుండి వస్తున్నా రాకాసి అలలకు ఓడలరేవు తీరం దారుణమైన కోతకు గురయిందని దాదాపు కిలోమీటర్ మేర కోతకు గురై ఓఎన్జిసి ప్లాంట్ వరకూ కోతకు గురి కావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. తీరంలో జరుగుతున్న భయంకరమైన కొత్త గురించి ఓఎన్జీసీ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించ టంవల్ల తీరానికి గండం ఏర్పడిందని, వందలాది ఎకరాలు, విలువైన భూములు, రెస్టారెంట్లు, పొలాలు సముద్ర గర్భంలో కలిసిపోయా యని వందలాది మంది రైతులు తమ భూములు కోల్పోయి నిరాశ్ర యుల య్యారని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఓఎన్జిసి అధికారులు వెంటనే స్పందించి సముద్ర కోత నివారణకు పటిష్టమైన రివిట్మెంట్ చర్యలు చేపట్టి కోత నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్పార్క్ సంస్థ యువతకు ఆదర్శం : ఎంపీ తంగెళ్ల

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్పార్క్ సంస్థ యువతకు ఆదర్శంగా నిలవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఏలేశ్వరం కు చెందిన స్పార్క్ సంస్థ సభ్యులు కాకినాడలో ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ని కలిసి ఆ సంస్థ ఇన్నోబైట్ 3వ ఎడి షన్ ప్రాజెక్టును చైర్మన్ సాయి సందీప్ ఎంపీకు వివరించారు. అలాగే స్పార్క్ సంస్థ నేటి వరకు చేసిన ఇన్నోబైట్ ప్రాజెక్టుల కోసం స్పార్క్ సీఈవో సాయి ప్రదీప్ వివరించారు. అనం తరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్పార్క్ సంస్థ యువతకు సైబర్ నేరాలపై అవ గాహన కల్పించడం, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ ఇలాంటి కార్యక్ర మాలు చేపట్టడం ద్వారా సమాజానికి మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీకి స్పార్క్ జ్ఞాపికను ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇన్చార్జ్ వరు పుల తమ్మయ్యబాబు చేతుల మీదుగా చిరు సత్కా రం చేశారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్ రవికిరణ్, వరుపుల సాయికిరణ్ లు పాల్గొన్నారు.

పిఠాపురానికి పవన్ కళ్యాణ్ రాక

తీరప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ సగిలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : జిల్లాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతం కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. గొల్లప్రోలు హైవే పక్కన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిఠాపురం శాసనసభ్యులుగా ఎన్నికైన కె పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. సభా వేదిక వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికా రులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ క్రాంతు, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పోలీస్ అధికారులు ఎంపీడీవో నారాయణ రావు, ఎమ్మార్వో ఎం సుందర్రాజు, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, ధన బాబు, సాన నాగు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కుంగుతున్న రామయ్యవీధి కల్వర్టు

పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలి : పౌరసంక్షేమ సంఘం

విశాలాంధ్ర - కాకినాడ : నాసిరకం పనులతో చేపట్టిన కార్పొరేషన్ నిర్మాణాలు శిథిలావస్థకు చేరు తున్నాయని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. జ్యోతుల సీతారామమూర్తి ప్రభాజోసఫ్ బీరక చంద్ర శేఖర్ హయాంలో చేపట్టిన రోడ్లు కల్వర్టు డ్రెయిన్లు ఇరవై ఏళ్ల పాటు సురక్షితంగా వుండేవని ఇప్పుడు ఆరేళ్లకే సిసి రోడ్స్ సైతం శిథిలమై ఛిద్రం అవుతున్నా యన్నారు. పనుల్లో నాణ్యత పాటించక పోవడం వలన సిమెంట్ రోడ్లు కంకరతో తేలిపోతున్న దుస్థితి వుందన్నారు. పటిష్టమైన ఇనుప ఊచలు వాడకుండా సన్నపాటి ఊచలు వినియో గించడం ఒక వంతు సిమెంట్కు ఆరింతల ఇసుక కలిపి చేసిన నిర్మాణాల వలన ప్రధాన రహదారుల్లోని కల్వర్టులపై భారీ ట్రాఫిక్ కారణంగా నిలవడం లేదన్నారు. 2018లో నిర్మించిన సూర్యారావు పేట జవహర్ వీధిలోని బాలాత్రిపుర సుందరి శివునివిగ్రహం ఎదురుగా వున్న రామయ్య వీధి క్రాస్ కల్వర్టు నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం వలన కల్వర్టు మొత్తం కూలిపోయే దుస్థితి వుందన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా వుండే రహదారిలో పటిష్ఠ కల్వర్టు నిర్మించాలని కోరారు. కల్వర్టు పూర్తిగా తొలగించి ఏకమొత్తంగా పూర్తి స్థాయి కల్వర్టు శ్లాబు నిర్మాణం చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. ఎత్తు చేసిన రోడ్లకు అనుగుణంగా డ్రెన్ల నిర్మాణం పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

లారీ, మోటార్ సైకిల్ ఢీ. తాతా మనవళ్ళు మృతి

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మండలం ఆరికరేవుల ఏటిగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తాత మనవడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే.. ఒకటవ వార్డు శ్రీరామ కాలనీకి చెందిన మాసా వీర్రాజు (55)కుమారదేవం గ్రామానికి చెందిన పాముల ధనుష్ (12) వీరిద్దరూ తాతా, మనవళ్ళు. ధనుష్ కుమార దేవం గ్రామంలో నాలుగో తరగతి చదువుతున్నాడు. వీర్రాజు తన కూతురు ఇంటికి కుమారదేవం వెళ్లి మనవడు ధనుష్ను కొవ్వూరు తీసుకువస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పట్టణ సీఐ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

నూతన హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర - అమలాపురం : అమలా పురం సంక్షేమ హాస్టల్లో పర్యట నలో భాగంగా ఆదివారం అమలాపురం కొంకాపల్లిలోని సాం ఘిక సంక్షేమ శాఖ బాలురహాస్టల్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పరిశీలన చేసిన అంశాలు మీడియా మిత్రులకు తెలియజేస్తూ ఏళ్ల తరబడి అద్దె భవనంలో కొంకాపల్లి సాంఘిక సంక్షేమ ఆస్తులతో నడుస్తుందని, కనీస వసతులు ఈ హాస్టల్లో లేవని విద్యార్థులు వాపోయారని ఆయన తెలిపారు. కిటికీలకు మెస్లు కూడా లేవని బాత్రూమ్ డోర్ లేవని, పాత భవనం కావడంతో దీన్ని మరమ్మతులు చేయాలి గాని ఇంటి యజమాని చేయడం లేదని ఈ సందర్భంగా తెలి పారు. సౌకర్యాలతో హాస్టల్ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తుం దని తక్షణమే పక్కా భవనాన్ని నిర్మించాలని సొంత భవనాన్ని నిర్మించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న హాస్టల్లో నిర్వహణకు సంబంధిం చినవి తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా ఈ హాస్టల్ని నూతన భవనం సొంతభవనాన్ని నిర్మించాలని కోరుతున్నప్పటికీ ఏళ్ళ తరబడి అద్దె భవనంలో నడుపుతున్నారని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. తక్షణం ప్రభుత్వ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి హాస్టల్ నూతన భవన నిర్మాణానికి కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని సందర్భంగా తెలిపారు. ఈ పర్యటంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కే శంకర్, నాయకులు పొలమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.764 of 2019 In AC No: 1441 of 2013

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy,** ...D.Hr.

Vs

Allada Sai Babu & others ...JDrs

1st JDr: Allada Sai Babu, S/o.Subbarao, D.No.10-142, Sudapalem, Bheemanapalli, Uppalagupthan (M)
2nd JDr: Bokka Venkatesh, S/o.Satyanarayana, D.No.1-89, Kamujuvari Lanka, Vakka Lanka, Ambajipeta (M)

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands posted to **22-07-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Advocate, Amalapuram
Dt.01-07-2024 98492 93793

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

ARBEP No.761 of 2019 In AC No: 859 of 2011

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy,** ...D.Hr.

Vs

Kommula Koteswara Rao & another ...JDrs

1st JDr: Kommula Koteswara Rao S/o.Abaddam, Police Line, Amalapuram.
2nd JDr: Tikkireddy Srinivasa Ratna Babu, S/o.Lankeswara Rao, D.No.9-2-38/2, Durga Street, Amalapuram.

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands posted to **24-07-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

D.V.V.S.Murthy,
Amalapuram Advocate, Amalapuram
Dt.01-07-2024 98483 44577

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

EP No.679 of 2020 In AC No: 579 of 2019

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy,** Amalapuram ...D.Hr.

Vs

Kandikatla Siva Kumar & another ...JDrs

1st JDr: Kandikatla Siva Kumar, S/o.Arujna rao, D.No: 1-116, Kandikatla Vari Group, Sivakodu, Razole (M) -533244

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **26-07-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Advocate, Amalapuram
Dt.01-07-2024 98492 93793

ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని కామవరపుకోట మండల విద్యాశాఖ అధికారి 2 ప్రశాంత్ కుమార్ అన్నారు. ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన రమా సుందరి పదవి విరమణ సభ సమావేశాన్ని స్థానిక హైస్కూల్లో తోటి ఉపాధ్యాయులు స్థానిక పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయిని రమాసుందరి ఉద్యోగ విధుల్లో ఎంతో నిబద్ధతతో పనిచేసేవారని గడిచిన రెండు సంవత్సరాలలో పదో తరగతిలో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించడంలో ఆమె కృషి ఎనలేనిది అన్నారు. పాఠశాల విధులు నిర్వహిస్తూనే తనకు రచనలపై ఉన్న ఆసక్తితో హిందీ ఇంగ్లీషు భాషలలో పేరొందిన రచనలను తెలుగులోకి అనువాదం చేసిన చరిత్ర రమా సుందరిదన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తన తోటి స్నేహితులను ప్రోత్సహించడానికి తనదైన శైలిలో ప్రయత్నం చేయడంలో రమాసుందరి దిట్ట అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన రమాసుందరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించడంతోనే విద్యార్థుల భవిష్యత్తు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. పలువురు ఉపాధ్యాయులు రమా సుందరి పట్ల ఉన్న అభిమానాన్ని సన్మాన పత్రాల రూపంలో ప్రచురించారు. స్థానిక పెద్దలు ఆర్టిఏ మాజీ మెంబర్ ఎం.బి.జె ఆర్.ప్రసాదరావు డాక్టర్ మేడూరు సత్యంబాబు, మేడూరు రంగబాబు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు టీవీఎస్ రాజు, వీరమల్ల మధు, ఎస్.రాజారావు, ఉమామహేశ్వరరావు, కె.అంజిబాబు, ఎం.రామ్ కుమార్ , లక్ష్మణరావు, ఆచార్యులు, ప్రసాద్ రావు, రమా సుందరి కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించారు.

పట్టణంలో 11384 మందికి పింఛన్లు

విశాలాంధ్ర-భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లు భీమవరం మున్సిపల్ పరిధిలో 11384 మందికి ఏడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల రూపాయలు సోమవారం పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే పింఛన్లు నాలుగు వేలు చేస్తామని ఇచ్చిన హామీ లో భాగంగా వృద్ధాప్యం, ఒంటరి, వితంతు, చేనేత, డప్పు కళాకారులు, గీత కార్మికులు, ట్రాన్స్ జెండర్, చర్మకారులు కు గత రెండు మాసాలు పెరిగింది కలిపి ఏడు వేలు నేడు ఇవ్వనున్నారు. వికలాంగులకు మూడు వేల నుంచి ఆరు వేల రూపాయలు, డయాలసిస్, పక్షవాతం, లివర్, హార్ట్ మార్పిడి రోగులకు పది నుంచి పదిహేను వేలు పెరగనుంది. పట్టణంలో అభయ హస్తం 31, డయాలసిస్ 25, డప్పు కళాకారులు 9, వికలాంగులు 1209, ఫిషర్ మెన్ 52, వృద్ధాప్యం పింఛన్లు 5488, వృద్ధ కళాకారులు 3, ఒంటరి మహిళలు 709, గీత 5, నేత 126, వితంతు 3548, చర్మకారులు 33, పక్షవాతం 71, లెప్రసి 51, తలసేమియా 8 మంది పింఛన్లు అందుకోనున్నారు.

నూజివీడులో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - నూజివీడు: ఎమ్మార్ అప్పారావు కాలనీలో ఆదివారం ఉదయం విజయవాడకు చెందిన పివిఆర్ హాస్పిటల్స్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన వేణుగోపాల్ రావు, ఒకటవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర బీసీ నాయకులు తలపంటి రాజశేఖర్,జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు నజీమా పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో ఎమ్మార్ అప్పారావు కాలనీకి చెందిన ప్రజలు సుమారు 150 నుంచి 200 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ అలాగే ఈసీజీ,ఎకో టెస్టులు నిర్వహించారు.సమస్యలు ఉన్న వారిని పివిఆర్ హాస్పిటల్ విజయవాడ కి రావలసిందిగా సూచించారు . అక్కడ ఆరోగ్యశ్రీలో పేదవారికి వైద్యం అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.హార్ట్ కు సంబంధించినటువంటి ఇంకా ఏదైనా ఆరోగ్యశ్రీలో ఉన్నటువంటి ప్రతి ఒక్క జబ్బులకు ఆరోగ్యశ్రీ కింద ప్రజలకి వైద్యం అందించడం జరుగుతుంది అని హాస్పటల్ మేనేజ్మెంట్ తెలియజేయడం జరిగింది. ఈ పరీక్షలను కార్డియాలజిస్ట్ డాక్టర్ వినయ్,జనరల్ సర్జన్ డాక్టర్ రఘుపతిరావు, ఆర్థోపెడిక్ డాక్టర్ వెంకటరావు, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి నిర్వహించారు.

నేడు ఇంటివద్దే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-వీరవాసరం: తక్కువ సమయంలోనే ఎక్కువ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయాలని ఎంపీడీవో పి.విజయ సారథి అన్నారు. పింఛన్ల పంపిణీపై పంచాయతీ, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సచివాలయ, పంచాయతీ సిబ్బందిని నియమించామన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెంది ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేదని ఆయన సూచించారు. మండలంలో 8,706 మంది లబ్ధిదారులకు సొమ్ము పంపిణీ చేసేందుకు 167 మంది సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ ప్రక్రియ మొదలవుతుందని సిబ్బంది 95 శాతం టార్గెట్ పెట్టుకొని టార్గెట్ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. లబ్ధిదారు లందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశపత్రం కూడా అందజేయాలన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లు రూ.7 వేలు, పక్షవాత బాధితులకు రూ.10 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పింఛన్లను అందించనున్నామన్నారు.

కిడ్నీ బాధితుడికి గ్రామస్తుల సాయం

విశాలాంధ్ర - తాళ్ళరేవు : కిడ్నీ బాధితుడికి మేమున్నామంటూ ఊరి సాయం. తాళ్ళరేవు మండలం కోరింగి పంచాయతీ పాతకోరంగిలో పాత కోరంగిలో కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్న పలివెల రాజుకు ఆ గ్రామం అండగా నిలిచింది. గ్రామానికి చెందిన పలివెల కొండ, భాగ్యవతి దంపతుల కుమారుడు పలివెల రాజుకు కిడ్నీలు రెండు పాడైపోయాయి. కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబం లక్షల్లో వైద్యం చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో గ్రామం అంతా మేమున్నామంటూ ముందుకు వచ్చింది. ఊరంతా చందాలు వేసుకుని వైద్యం చేయిస్తామంటూ ప్రతిభ ఖూని. కార్యరంగంలోకి దిగింది. గ్రామంలో అందరూ తలో చేయి వేసి కొంత మొత్తాన్ని సేకరించారు. ఇలా సేకరించిన రూ.1,46,000 మొత్తాన్ని గ్రామస్తులంతా ఆ కుటుంబానికి ఆదివారం అందజేశారు. గ్రామస్తుల ఔదార్యానికి ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఆ కుటుంబంలో పెద్ద కుమారుడు వికలాంగుడు కాగా కుమార్తె భర్త నుండి విడిపోయి ఒంటరిగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో వైద్యానికి మరింత సాయం అందజేయాలని గ్రామమంతా దాతలను కోరుతుంది.

విద్యార్థులు చదువుకునేలా పరిసరాలు తీర్చిదిద్దాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పెనుగొండ: విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకునేలా పరిసరాలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. ఆదివారం పెనుగొండలోని డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టరు సి నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి,వసతి గృహాన్ని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి పై ఆరా తీశారు.విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జిల్లా కలెక్టరు సమాధానాలను రాబట్టారు. విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా ఉంటుందని, అప్పుడే మీ కలలు సాకారం అవుతాయని ఉద్బోధించారు.అన్ని విషయాలపై పూర్తి పరిజ్ఞానం కలిగినప్పుడే చదువులో కూడా మరింత రాణించగలరని అన్నారు. చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వసతి గృహంలో ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని విద్యార్థినులను అడగగా త్రాగునీటి సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రస్తుతం గృహం నందు 323 మంది విద్యార్థినులు వసతి పొందుతున్నారని, ఈ వసతి గృహం నందు ఐదవ నుండి పదవ తరగతి వరకు విద్యార్థినులకు వసతి కల్పించడం జరుగుతుందని,450 మంది వరకు కెపాసిటీ ఉందని, అడ్మిషన్ జరుగుతున్నాయని వసతి గృహ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. 2౦2 మహిళా సెక్యూరిటీ సిబ్బందిని 24 గంటలు గృహం నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ వసతి గృహ నిర్వాహకులకు హలో సూచనలు చేశారు. వసతి గృహం నందు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టి తీసుకురావాలని విద్యార్థినులకు జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. గురుకుల పాఠశాల తనఖీ సందర్భంలో ఉపాధ్యాయులు పి.జయశ్రీ, వందన, ధర్మాని, విద్యార్థినులు, తదితర సిబ్బంది ఉన్నారు.

వైద్య సేవలో కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు

విశాలాంధ్ర- నరసాపురం: సమాజానికి కొవ్వలి రామ్మోహన్ నాయుడు చేస్తున్న సేవలు అభినందనీయమని 31 వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) అన్నారు. ఆదివారం నరసాపురం పట్టణం చినమామిడిపల్లి నాగారమ్మ ఆలయం వద్ద కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52వ ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల కష్ట కాలం లో నేనున్నా అంటూ ఆయన అండగ నిలబడి అన్ని విధాలుగా అదుకుంటున్నారని, దాన గుణం లో ఆయన్ను మించిన వారు లేరని అన్నారు. ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తాన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించడం మంచి మనస్సు ఉండాలని, అటువంటి మంచి గుణం ఉండటం గొప్ప విషయమన్నారు. విద్యా, వైద్య పరంగా ఎంతోమందిని ఆర్థికంగా ఆదుకున్న ఘనత కొవ్వలి నాయుడుకే దక్కుతుందన్నారు. పేదల కోరిక మేరకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఆక్యుపంక్చర్ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి, ఆక్యుపంక్చర్ వైద్యులు కొండా శ్రీధర్ మాట్లాడుతూ సర్వరోగ నివారిణి ఆక్యుపంక్చర్ వైద్యమన్నారు. మన దేశ పురాతన వైద్యం ఆక్యుపంక్చరుని అందరికీ తెలియజేసి దీర్ఘకాలిక జబ్బుల నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ కుటుంబ సభ్యుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు సహకారంతో వేలాదిమందికి ఆక్యుపంక్చర్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. రామ్మోహన్ నాయుడు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి బ్రహ్మానందం, భోగి రెడ్డి ముత్యం, రేవు పద్మారావు, పులఖండం వీర రాఘవులు, కోటిపల్లి గీతా, పంజా దినేష్, వడ్డీ అకేష్, బాబా, వర్మ, భగవాన్, రాయుడు తదితరులు ఉన్నారు.

దిలీప్ ఏజెన్సీ ఈ - కేవైసీ కార్యక్రమం..

విశాలాంధ్ర - పెంటపాడు: తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పెంటపాడు మండలంలో స్థానిక బేసిక్ పాఠశాల నందు ఈ - కేవైసీ, ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఈ - కేవైసీ కార్యక్రమానికి 2000 మంది వరకు సద్వినియోగం చేసుకోవడం ఇలానే ప్రజల వద్దకు ఎప్పుడు దగ్గరగా ఉండేలాగా దిలీప్ ఏజెన్సీ వారి ఇండియన్ గ్యాస్ ఆలోచన అభినందించాల్సిన విషయం అని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని వారితో అన్నారు. ఈ కార్యక్రమానికి అనుసంధానంగా వచ్చిన ప్రజలకు ఉపయోగపడేలాగా సాయి ప్రదీప్ హాస్పటల్ డాక్టర్ మహేందర్ నేతృత్వంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఆలోచన కూడా హర్షించదగ్గ విషయమని వీరి నేతృత్వంలో కిడ్నీలో రాళ్లు 24 గంటలు నొప్పి షుగర్, బిపి లాంటి వ్యాధులకు ఉచిత పరీక్షలు మందులు పంపిణీ చేయడం కూడా జరిగిందని పెంటపాడు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసేలాగా చూసుకున్న ఉమ్మడి నాయకులను అభినందించారు. అలానే ఈ వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా చూసుకోవాలని సాయి ప్రదీప్ హాస్పటల్ మహేందర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు లాంటివి ప్రజలకు బాగా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, హరినాథ్, కృష్ణ కన్నయ్య, కసిరెడ్డి మధులత, చామన సురేష్, లక్ష్మణారెడ్డి, వేణు రెడ్డి, దాసరి వెంకటేష్, బేతు మోహన్ వీర మహిళలు సత్యవతి, మంగతాయారు, తులసి, లక్ష్మి, ప్రసన్న, మధుశ్రీ, భారతి, రాణి, పుట్టా దేవి, వెంపల జ్యోతి, దేవి, ప్రభా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో మరువలేని రోజు: డీపీఓ

విశాలాంధ్ర - చాట్రాయి : పింఛన్ పథకానికి పేరు లేనప్పుడు..... వీడియో కాన్ఫరెన్స్‌లో సాక్షాత్తు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో.... పేరు పెట్టమని సూచన చేసినప్పుడు..... ఓ పది నిమిషాలు ఉత్కంఠ భరితం .... ఎన్టీఆర్ భరోసా పేరు చెప్పడంతోనే.... ముఖ్యమంత్రి ఓకే అనడం.... నా జీవితంలో మరువలేని రోజని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి టీ.శ్రీనివాస్ గుర్తు చేసుకున్న వైనమిది. ఎన్నికలలో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా జూలై ఒకటో తేదీ నుండి పింఛన్ కు రూ. 1000 పెంచుతూ ఎన్టీఆర్ భరోసా పథకాన్ని మరోసారి రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తూ వారికి నెలలు ఎలా సాయం అందిస్తున్న నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పేరు ఎప్పుడు పెట్టారు...? ఎవరు సూచించారు అనేది సామాజిక మాధ్యమాల్లో ఆదివారం చక్కర్లు కొట్టింది. ప్రస్తుతం ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా ఉన్న టి శ్రీనివాస్ 2014వ సంవత్సరంలో రంపచోడవరం మండలం ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్టోబర్ ఒకటో తేదీన వాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఓ పెద్ద వీడియోకాన్ఫరెన్స్ లో పింఛన్ పథకానికి ఓ పేరు పెడితే బాగుంటుందని ఎంపీడీవో టి శ్రీనివాస్ సూచించడం దానిపైన వెంటనే చంద్రబాబు ఆలోచనలో పడటం పది నిమిషాల ఉత్కంఠ అనంతరం మళ్లీ వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం కావడంతో భరోసా అంటే ధైర్యం అని సంక్షేమానికి మరో పేరు ఎన్టీఆర్ కాబట్టి ఎన్టీఆర్ భరోసా అని పేరు బావుంటుందని టి శ్రీనివాస్ సూచించడం చంద్రబాబు ఓకే చేయడం ఒకేసారి జరిగిపోయింది. అప్పట్లో అది సంచలనం అయ్యింది. సోమవారం ఎన్టీఆర్ భరోసా మరోసారి ప్రారంభం కావడంతో టి శ్రీనివాస్ విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆరోజు నా జీవితంలో ఎన్నటికీ మరువలేనని పేరు లేని పెన్షన్ పథకానికి పేరు ఒకటి పుట్టినరోజు అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన గౌరవం చరిత్రలో మరువలేనన్నారు. ఆ పథకం పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపిందన్నారు. ఆ పేరు ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

న్యాయస్థానాల తీర్పులను అమలుపరచండి

విశాలాంధ్ర - కాకినాడ : రాజమండ్రి తపాలా శాఖలో ఆర్టీపీ(రిజర్వ్డ్ ట్రైన్ పూల్) ఉద్యోగులుగా 1982 నుండి 1990 వరకు పనిచేసిన కాలాన్ని సర్వీస్‌గా పరిగణలోకి తీసుకుని అన్ని రకాల బెన్ఫిట్స్ ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ ఉన్నతాధికారులు కోర్టు తీర్పులను అమలు చేయకుండా వివిధ వక్ర భాష్యాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఉభయ రాష్ట్రాల ఆర్టీపి ఉద్యోగుల పోరాట సమితి కన్వీనర్ వి రవికృష్ణ ఆరోపించారు. ఆదివారం రాజమండ్రి వై జంక్షన్ సమీపంలోని రోటరీ హాలు లో జరిగిన ఆర్టిపి ఉద్యోగుల ఆత్మీయ కలియక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సమావేశానికి ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. రవి కృష్ణ మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాల తీర్పులను త్వరలో అధికారులు అమలు చేయని పక్షంలో ఆర్టిపి ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులతో త్వరలో సిపిఎంజి ఆఫీస్‌ల ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కోర్టుకు వెళ్లిన 388 ఉద్యోగులలో 40 మంది చనిపోయారని 300 మంది రిటైర్ అయ్యారని కొద్ది మంది మాత్రమే సర్వీసులో ఉన్నారని సీనియర్ సిటిజన్ ఉద్యోగులను తపాలా శాఖ అధికారులు అనేక రకాల ఇబ్బందులుకు గురి చేస్తున్నారని తాము 25 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు ఎన్ఎన్ఎల్ నరసింహం మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ఆంధ్రాలో అధికారులు సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. కోర్టు తీర్పులు అంటే గౌరవం లేదని వారు అమలు చేసిన విధానాలను బట్టి తెలుస్తోందని వాపోయారు. సభలో మాట్లాడిన వక్తలంతా అధికారుల తీరు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో ఆర్జె మధుసూదన్ రావు, టీ పుల్లేశ్వరరావు, సాయిరాం, ఏ కృష్ణమోహనరావు, కె ఏడుకొండలు, వై సన్యాసిరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు ఉభయ గోదావరి జిల్లాల ఉద్యోగులతో పాటు విజయనగరం జిల్లా నుండి ఉద్యోగులు పాల్గొనడం విశేషం.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం: డాక్టర్ చప్పడి

విశాలాంధ్ర - కాకినాడ : అలయన్స్ క్లబ్ లీలా కళ్యాణి సాధన క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు సలాది పుష్పావతి అధ్యక్షతన కాజులూరు మండలం చేదువాడ గ్రామానికి చెందిన పాత్రికేయులు గెద్దాడ సుదర్శనరావు అకాల మరణం చెందారని తెలిసి వారి కుటుంబానికి చేయూతగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వసుం శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మెంబర్షిప్ చైర్మన్అలై డా చప్పిడి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం నియోజవర్గ జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పాత్రికేయులు గెద్దాడ సుదర్శన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకర మైన విషయం అని ఆయన అందరితో ఎంతో సన్నిహితంగా ఉండేవారని, కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆయన అకాల మరణం చెందడం వారి కుటుం బానికి తీరని లోటు అని ఇటువంటి సమయంలో వారి బాధను తీర్చలేకపోయినా ఈ చిరు సహాయం వారికి ఎంతోకొంత ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. పీడీజీ అలై తాడి వెంకటరెడ్డి, జనసేన నాయకులు వెంకన్న, డీసీఎస్ అలై కిరణ్ కుమార్, అలై ఈలి లక్ష్మి, అలై పబ్బి నీడి లక్ష్మి, అలై నున్న వేంకటేశ్వరరావు, అలై గోళ్ళ శ్రీనివాస్రావు, అలై కె వీరవేణి, బోండా వేంకన్న, వై భరత్, వై లక్ష్మిణ్, మంగా దేవి, కార్యకర్తలు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ అభిమాని

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాతకు మొక్కు తీర్చుకున్న మెంటిమి అమరావతి. ఎన్ని కల్లో గోపాలపురం నియోజకవర్గంలో మద్దిపాటి వెంకటరాజు విజయం సాధించాలని తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయాలని మెంటిమి అమ రావతి మొక్కుకున్నారు ఎన్నికల్లో గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మద్దిపాటి వెంకటరాజు విజయం సాధించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించ డంతో అమరావతి తన స్వగ్రామం దేవరపల్లి మండలం లక్ష్మీపురం నుండి ఆదివారం ఉదయం కాలినడకన గౌరీపట్నం నిర్మలగిరి మేరీ క్షేత్రం వెళ్లి మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. గౌరీపట్నం మేరీ స్వరూపం వద్ద నుండి మోకాళ్ళతో మెట్లు ఎక్కి ప్రధాన క్షేత్రం వద్ద మేరీమాతకు పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నట్లు అమరావతి తెలిపారు.

వివేకానంద బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-కాళ్ళ: స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయమని, దైనందిన జీవితంలో ఆధ్యాత్మికం కూడా అవసరమని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. పెద అమిరంలో వున్న వివేకానంద సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలు ఎంతో ప్రశాంతతను ఇస్తాయన్నారు. వివేకానంద సేవా సమితితో నాకు సుమారు 25 సంవత్సరాలు అనుబంధం ఉందనీ, హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఉన్న వివేకానంద సేవాసమితికి తరచూ వెళ్లడం జరిగేదని ఈ సందర్భంగా తెలిపారు.నేను ఎదుర్కొన్న క్లిష్టమైన పరిస్థితుల్లో వివేకానంద బోధనలు నాకు ఎంతో ధైర్యాన్నిచ్చాయన్నారు.వీలు అయినప్పుడల్లా భీమవరం వివేకానంద సేవ సమితికి వస్తానని తెలిపారు. తొలుత వివేకానంద సేవా సమితి ఆవరణలో నూతనంగా నిర్మించిన నివేదిత భవనాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు వి.శివ వర్మ, కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగ సాయి, నందమూరి రాజేష్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

విశాలాంధ్ర-భీమవరం: సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పింఛన్ పంపిణీలో భాగస్వామ్యం కండి

విశాలాంధ్ర-మొగల్తూరు: ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పిలుపునిచ్చారు. ఆదివారం మొగల్తూరు, ముత్యాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన టీడీపీ బూత్ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగు ణంగా వృద్ధులు, వితంతువులుకు నెలకు రూ.3 వేల నుండి రూ.4వేలకు పెంచారన్నారు. జూలై 1వ తేదిన గడచిన మూడు నెలల ఏరియర్స్ తో కలిపి ఒక్కొక్క లబ్దిదారుకు రూ.7వేలు అందించ నున్నారన్నారు. దివ్యాంగులకు రూ.3వేల నుండి రూ.6వేలకు పెంచడం జరిగిందని 1వ తేదిన ఉదయం 6 గంటల నుండి పంపిణీ గ్రామ సచివాలయాల సిబ్బందితో ప్రారంభమవుతుందన్నారు. ఈ పంపిణీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల సభ్యులు విధిగా హాజరై పెంచిన పింఛన్ విషయాన్ని లబ్దిదారులకు తెలియచేసి కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి పేరు వచ్చేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, పాలా రాంబాబు, డొల్లా రత్నంరాజు, కత్తిమండ ముత్యాలరావు, పాలా గోపాలం, కవురు నాగేశ్వరావు, చెల్లుబోయిన పెద్దిరాజు, వెలిది పుల్లారావు, గుబ్బల కృష్ణ, చల్లా తాతాజీ, మన్నె శ్రీనివాస్, పంపన భగవాన్, పీతాని శేఖర్, పాము శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సేవల ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలలో గుర్తింపు పొందుతారని ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ ఎన్వివి సత్యనారాయణ పేర్కొన్నారు. వై జంక్షన్ వద్ద ఉన్న దండమూడి ఫంక్షన్ హాలులో ఆదివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మండవ ఉదయకుమార్‌కు నిర్వహించిన సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ విరమణ చేయనున్న ఉదయకుమార్ అభినందన కార్యక్రమం ఆర్డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నలభై సంవత్సరాల సుదీర్ఘ అనుభవంలో ఉదయ్ కుమార్ చేపట్టిన కృషి వల్ల వివిధ డిపార్ట్మెంట్లలోని ఉన్నతాధికారులకు ప్రశంసలతో పాటు ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది అన్నారు. ముఖ్యంగా ఆర్డబ్ల్యూఎస్ శాఖ డివిజన్ పరిధిలోని తాగునీటి సమస్యను తీర్చడానికి ఉదయకుమార్ ను ఆదర్శంగా తీసుకుని కృషి చేస్తామని సహచర ఏఈలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయకుమార్ దంపతులను సత్కరించి అధికారులు ప్రజాప్రతినిధులు మెమెంటోలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఈలు జేవీ రాఘవులు, రామారావు, ఈఈ త్రినాధ బాబు, డిఈలు సత్యనారాయణ సురేష్ రమేష్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరకుల్లో టీ పొడిని చేర్చండి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులతో పాటు అదనంగా టీ పొడిని అందించాలని కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా కాకినాడ విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. టీ అనేది మనిషి జీవితంలో నిత్యవసరంగా మారిపోయిందన్నారు, ఇప్పటికే రేషన్ సరుకుల్లో పంచదార పంపిణీ చేస్తున్నందున వీటికి అదనంగా సబ్సిడీపై టీ పొడిని అందిస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి మనోహర్ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వినతిని పరిగణలోకి తీసుకుని సబ్సిడీపై టీ పొడిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పొగాకు రైతుల సమస్యల పరిష్కారం

కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ పురందేశ్వరి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర పరిశ్రమ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చొరవ చూపడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రీ పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఇటీవల పొగాకు రైతులు, వ్యాపారులు అధికారులతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ నిర్వహించిన సమావేశంలో తాను కూడా పాల్గొన్నానని ఈ సందర్భంగా మూడేళ్లకు ఒకసారి రైతుల నమోదు, పెనాల్టీ మినహాయింపు, పొగాకు బోర్డులో సిబ్బందిని పెంచడం, బార్నీల సమస్యలు తదితర సమస్యలను ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వీటిని సమావేశంలో కూలంకషంగా చర్చించి పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. పొగాకు రైతు ప్రతినిధుల తోపాటు కేంద్రమంత్రిని కలిసి ఈ మేరకు ఆమె వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించి ఈ సమావేశం ఏర్పాటుచేసి పరిష్కార మార్గం చూపినందుకు కేంద్ర మంత్రికి ఎంపీ పురందేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు తాను ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఆమె ప్రకటించారు.

పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..

మున్సిపల్ చైర్మన్ రత్నకుమారి

విశాలాంధ్ర, - కొవ్వూరు : వర్షాకాలం రావడంతో పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ , సానిటరీ ఇన్స్పెక్టర్లతో పారిశుధ్య పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతిరోజు వర్షాలు కురుస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రోడ్లపై ఉండే చెత్తను కూడా ఎప్పటికప్పుడు తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాలలోని కొన్ని వార్డులలో డ్రైనేజీలలో మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

గ్రామాల్లో సమస్యలు గుర్తించండి : ఎమ్మెల్యే దేవ

విశాలాంధ్ర - రాజోలు : నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కూటమి నేతలకు సూచించారు. ఆదివారం సోంపల్లి గ్రామంలో పలు సమస్యలను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసులువెళ్లారు. సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు విప్పర్తి సాయిబాబు, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే దేవ అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సంకరపు ఆదినారాయణ, కత్తుల శ్రీను, అంకాని రాదా కృష్ణ, మొల్లేటి నాగరాజు, పొన్నమండ ధర్మరాజు, పాపయ్య, విప్పర్తి చందు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ఆర్టీసీ బస్‌నే నమ్ముకుని విధులు నిర్వహిస్తున్న తమకు వైద్య సేవలు అందించడం భేష్ అంటూ పలువురు ఆర్టీసీ ఉద్యోగులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం లోని ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షాబానం ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎండోక్రినాలజీ డాక్టర్.మాగంటి రాజేష్ మరియు డెర్మటాలజిస్ట్ డాక్టర్ సాహిత్య తాడి హాజరై ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సలహాలు,సూచనలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ షేక్ షాభానం మాట్లాడుతూ తమ డిపో లో సేవలందిస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తద్వారా ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజరు యం. అజయ్ బాబు, వివిధ శాఖల అధికారులు ఎస్.రాజు, సెక్యూరిటీ ఏఎస్ఐ జి. రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా శర్మ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏలేశ్వరంకు చెందిన మాచారి నాగ మృత్యుంజయ శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ నుండి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు జరిగే అన్యాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గతంలో ఎన్‌హెచ్‌ఆర్సిగా పనిచేసిన అనుభవం తనకు జిల్లా ఉపాధ్యక్ష పదవికి ఉపకరించిందన్నారు. సమస్యలు ఉన్నవారు తన దగ్గరికి రావాలని కాకుండా, సమస్యల దగ్గరికే మనం వెళ్లాలనే దృక్పథంతో పని చేస్తానన్నారు.

సంఘంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది

ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని, అలాగే అంతా బాధ్యతతో కూడుకున్నదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. ఈ మేరకు 41 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా, ఎంఈఓగా సేవలందించి ఆదివారం పదవి విరమణ చేసిన పల్లా వెంకటేశ్వరరావు దంపతులను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో పాల్గొనాలని వెంకటేశ్వరరావును కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘధ్యక్షుడు సోమరాజు, పెంటకోట మోహన్ ఉన్నారు.

ప్రారంభించకుండానే సంపు ధ్వంసం

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండలం లంకల గన్నవరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మించిన సురక్షిత మంచి నీటి సంపు ప్రారంభం కాకుండానే ధ్వంసమైంది. 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదల కారణంగా ఈ సంపు నిర్మాణం దెబ్బతింది. దీంతో ఆ సంపు వినియోగానికి పనికి వస్తుందా.. రాదా..? అన్న అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

పరిసరాల శుభ్రతే ప్రధానం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : డయేరియా వ్యాధి ప్రభలకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, ఈ మేరకు నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం పరిస్థితి చేసుకొని నమోదు కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు.ఆదివారం నగర పాలక సంస్థ వైద్య విభాగంతో శాసనసభ్యులు వాసు సమీపించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నగరంలో డయేరియా కేసులు నమోదు కానప్పటికీ ప్రజలంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డయేరియా వ్యాప్తి చేందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్త్ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలతో నగరంలోని ప్రతి డివిజన్‌లో రోజుకు 200 ఇళ్లు చొప్పున సర్వే చేయిస్తున్నామన్నారు. ప్రజలంతా ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహించ కుండా, ఆరోగ్యం పరంగా ఏ చిన్నపాటి సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న కుటుంబాల చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. విటమిన్ ఎ సిరప్ సేవించాలన్నారు. మరీ ముఖ్యంగా శరీరం డీ హైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రాజమహేంద్ర వరం నగరంలో సచివాలయ, నగర పాలక సంస్థ సిబ్బందితో డయేరియా, తాగునీటి అంశాలు సంబంధించి నగరంలో ఇంటింటి సర్వే చేస్తున్నట్టు ఎంహెచ్ఓ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే జూల్కై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకూ స్టాప్ డయేరియా నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా నగరంలోని ప్రతి ఇంటికి ఓఆర్ఎస్‌లు, జింక్ మందులు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మండల పరిధిలోని గేదెల్లంక జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేకూరి విశ్వేశ్వరరావు పదవి విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల కమిటీ , ఉపాధ్యాయులు గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఆయన సేవలను కొనియాడారు. పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం సాధించటం పట్ల విశ్వేశ్వరరావుని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముందుగా గేదెల్లంక రానా సెంటర్ నుండి పాఠశాల వరకు ఎడ్ల బండిని అలంకరించి విశ్వేశ్వరరావును బండిపై కూర్చోబెట్టి పూర్వ విద్యార్థులు గ్రామస్తులు బండిని లాగి పాఠశాల వరకు తీసుకొని రావడంతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అధ్యక్షులు కోలా బాబ్జి గంగాభవాని, గుద్దటి జమ్మి, గుద్దటి విరా స్వామి నాయుడు, శ్రీనివాస రావు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే విజయం సాధించాం

విశాలాంధ్ర - దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావును గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఆదివారనాడు కలిశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు గోపాలపురం నియోజకవర్గం రాజకీయ పరిస్థితి వివరించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం లో తెలుగుదేశం జనసేన బిజెపి సంయుక్తంగా మద్దిపాటి వెంకట రాజు బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరుల విజయానికి కృషి చేశామని తెలిపారు. అనంతరం కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గ జనసేన నేతలతో మాట్లాడుతూ సమిష్టి కృషి వలన నియోజకవర్గంలో విజయం సాధించారని తెలిపారు. జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడి కూటమి ఏర్పడటానికి పునాది వేశారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కృషి వల్లనే ఈ విజయం సాధించామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన నేతలు కాట్నం గణేష్ నాయుడు దుర్గాప్రసాద్ పసుపులేటి శివ నాగ ప్రసాద్ బాలన్ బాబి బాల మణికంఠ ప్రగడరాంబాబు , మల్లేశ్వరం, శివ, మురలీకృష్ణ పాల్గొన్నారు

సేవా కార్యక్రమంలో జాన్‌బాబు ఉదారత

విశాలాంధ్ర - తాళ్లపూడి : అంగన్వాడీ కేంద్రంలో 15 మంది పిల్లలకు భోజనం ప్లేట్లను అన్నదేవరపేట గ్రామానికి చెందిన టీడీపీ అభిమాని కొడమంచిలి జాన్ బాబు అంద చేసి తన ఉదారతను చాటుకున్నారు. టీడీపీ నాయకులు విక్రమాదిత్య, జి.వి ప్రసాద్, యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర తదితరుల ప్రోత్సాహం తో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా హాస్టల్ పిల్లలకు ఉచితంగా పెన్సిల్ బాక్స్, పెన్నులు పుస్తకాలను, 50 మంది కి అందచేశారు. తనను ప్రోత్సహిస్తున్న నాయకులవీటిని అంద చేశానన్నారు. ఈ కార్యక్ర మంలో కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, భరత్, రఘు, అబ్బులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, అరుంధతి పేట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

భాస్కరరావు సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

విశాలాంధ్ర - రాజానగరం : పంచాయతీ కార్యదర్శిగా భాస్కరరావు సేవలు అభినందనీయమని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలోని హౌసింగ్ బోర్డు సచివాలయంలో కార్యదర్శిగా సేవలందిస్తున్న కె.వి.భాస్కరరావు పదవి విరమణ సభ ఆదివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా పంచాయితీరాజ్ శాఖలో ఉత్తమ ఉద్యోగిగా పలువురి ప్రశంసలు పొందిన వ్యక్తిగా, పంచాయితీ కార్యదర్శి గ్రేడ్-1గా పదవీ విరమణ చేయుచున్న భాస్కరరావు సేవలు అందరికీ ఆదర్శమ న్నారు.దీనిలో భాగంగా దుశ్శాలువ కప్పి పుష్ప గుచ్ఛం అందించి పదవి విరమణ శుభాకంక్షలు తెలిపారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

పెన్షన్ వయసు 50 ఏళ్ళకి తగ్గించి, పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : కళాకారుల పెన్షన్ రూ.6 వేలకు పెంచడంతో పాటు పెన్షన్ అర్హత వయస్సును 50 ఏళ్లకు తగ్గించాలని కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంగం సత్యానారాయణ కోరారు. మామిడి కుదురు అంబేద్కర్ సామాజిక భవనం లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. హెల్త్ కార్డులు అందించి అదుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల సాంస్కృతిక ప్రదర్శనలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డుతి ద్వారా బస్సు, రైళ్లలో 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. ప్రముఖ కవి గుర్రం ధర్మోజీరావు స్మారక అచారు అందుకున్న సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంగం సత్యనారాయణను కళాకారుల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి శంకరరావు, ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణమూర్తి, దూనబోయిన వీర రాఘువలు, సారె రాణి, సరిదే సత్యవతి కోశాధికారి సరిదే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు ఉదయం స్వామి వారి వసంత మండపంలో అష్టోత్తర పూజలు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. గురువారం చందన వెంకటేశ్వరస్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విశాఖపట్టణం వాస్తవ్యులు కర్రీ ఊగంటేశ్వర రావు గుణవతి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు అందించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, సూపర్నెంట్ శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ర్యాలీ గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి రాష్ట్ర నలు దిక్కులుండే కాకుండా దేశ విదేశాల నుండి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ స్వామివారు భక్తులకు ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. బెంగుళూరు భాగ్య నగరానికి చెందిన మిరియాల దత్త సాయినాథ్ సత్య శ్రావణి దంపతులు శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధానంలో నిర్వహిస్తున్న అన్నదాన పథకమునకు రూ.1,45,500, వీరిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి కృష్ణ చైతన్య స్వామివారి చిత్రపటం, చరిత్ర కలిగిన పుస్తకం, శేష వస్త్రంతో ఆ దంపతులను సత్కరించారు.

మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ 111వ మన్‌కీ బాత్ (మనసులోని మాట) కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించారు. ఆదివారం పలువురు సాధారణ ప్రజల గృహాల వద్ద టీవీ లలో ప్రధాని చెప్పిన సందేశాలను విన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల అనంతరం తిరిగి ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ప్రారంభిస్తున్నారని తెలిపారు. మన్ కీ బాత్‌లో ప్రజలతో ప్రధాని మాట్లాడతారని చెప్పారు. మన్‌కీబాత్ వల్ల దేశాల్లోని మారుమూల గ్రామాలలో జరుగుతున్న విశేషాలు, మానవ అభివృద్ధి ఆలోచనలు బయటకు తెలుస్తున్నాయన్నారు. దూలం సత్తిబాబు, సలాది శ్రీనివాస్, కొవ్వూరి సీతారామరెడ్డి, కెవి కృష్ణారెడ్డి, వీరిపద్మావతి, వీరిలక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.

నేటి నుంచి "జిఎస్ఎల్ అమ్మ భోజనం" సేవలు

- ఉచిత వైద్య సేవలు మరో నెల పొడిగింపు
- జిఎస్ఎల్ కు నేడు అంతర్జాతీయ కేన్సర్ నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు రాక
- జిఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు

విశాలాంధ్ర - రాజానగరం : తమ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఇబ్బందులు తలెత్తకుండా నేటి నుంచి కేవలం 10 రూపాయలకే జిఎస్ఎల్ అమ్మ భోజనం ప్రారంభిస్తున్నామని జిఎస్ఎల్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు అన్నారు. మండలంలోని జిఎస్ఎల్ వైద్య కళాశాల ప్రారంభించి 20వ వార్షికోత్సవంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పలుసేవలు అమల్లోకి తీసుకువచ్చారు. ఈ మేరకు స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాటాడుతూ ప్రపంచ వైద్యులు దినోత్సవాన్నీ పుర స్కరించుకుని గన్ని సుబ్బలక్ష్మి పేరుతో జూలై 1వ తేదీన 20 ఏళ్ళ క్రితం ప్రారంభించిన వైద్య కళాశాల , జనరల్ హాస్పిటల్స్ ఉత్తమశ్రేణి డాక్టర్లను తీర్చిదిద్దడంలో, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందజేయడంలో దేశంలోనే గుర్తింపు గౌరవాలు తెచ్చుకుందన్నారు. ఇందుకు కృతజ్ఞతగా తమ ఆసుపత్రికి వచ్చే రోగులకు "జిఎస్ఎల్ అమ్మ భోజనం" పథకాన్ని జులై 1 నుంచి అమలు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ ఫుడ్ సర్వీసుల సంస్థ "సోడెక్సో" తమ ఆసుపత్రి ప్రాంగణం లోనే వండి వడ్డిస్తారనీ చెప్పారు. రోగులు వద్ద నుండి కేవలం పది రూపాయిలు తీసుకున్నప్పటికీ మిగిలిన లోటుని జిఎస్ఎల్ గ్రూపు సంస్థలు సబ్సిడీగా సమకూరుస్తాయన్నారు.జిఎస్ఎల్ ఆసుపత్రిలో గత నెలరోజులుగా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను మరో నెల రోజులు పొడిగిస్తున్నమన్నారు.రోగులు కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు రాక :

తమ వైద్య సంస్థల నేడు జరగనున్న 20వ వార్షికోత్సవ వేడుకలకు న్యూయార్క్ నుండి ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని జిఎస్ఎల్ ఫౌండర్ డాక్టర్ గన్ని భాస్కరరావు అన్నారు. నేడు జరిగే కార్యక్రమాల్లో పాల్గొని రాజమండ్రిలోని కేన్సర్ హాస్పిటల్లో హార్మోని యూనిట్ ను ప్రారంభిస్తారన్నారు. అనంతరం 11 గంటల నుంచి జిఎస్ఎల్ మెడికల్ కాలేజిలో అన్ని విభాగాలు సందర్శిస్తారన్నారు."జిఎస్ఎల్ అమ్మ భోజనం" పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

ఆధారాలు లేని ఆరోపణలు

సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల

విశాలాంధ్ర - సీతానగరం: ఆధారాలు లేని ఆరోపణలతో మానసిక క్షోభకు గురి చేస్తున్నారు అని రఘుదేవపురం గ్రామ సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల అన్నారు. మండలంలో గల పెద్ద పంచాయితీలలో ఒకటి అయిన రఘుదేవపురం గ్రామ పంచాయితీలో 76 లక్షల రూపాయలు అవినీతి జరిగింది అని ఆధారాలు లేని ఆరోపణలు గత కొద్ది రోజులుగా అధికార కూటమి పార్టీ నాయకులు చేస్తున్నారు అని అన్నారు. దీనిపై ప్రజలకు వాస్తవాలు తెలపటానికి ఆదివారం పంచాయితీలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సర్పంచ్ చంద్రలీలా విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా దళిత సర్పంచ్లు ఉన్న గ్రామాలను లక్ష్యంగా చేసుకొని ఆధారాల లేని అరోపణలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు అని అన్నారు. 2014లో రెండు కోట్ల ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసిన ఆధారాలతో పాటు అనుమతి లేని నాలుగు అక్రమ లేవుట్లు మీరు ఎంత ఎంత తీసుకొన్నారో ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. ఆరోపణలు మాని ప్రజలకు మంచి పరిపాలన అందించాలని హితవు పలికారు. సర్పంచ్ చంద్రలీల మాట్లాడుతూ 40 మంది కూటమి పార్టీ నాయకులు పంచాయితీకి చేరి ఆరోపణలు పై నన్ను నిలబెట్టి మానసిక క్షోభకు గురి చేసి నా కుటుంబాన్ని కూడా నలుగురులో తిరగ కుండా చేశారు అని అవేదన వ్యక్తం చేశారు. ఈ మానసిక క్షోభకు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని పిస్తుంది అని కంట నీరు పెట్టారు. ఈ కార్యక్రమంలో జి త్రిమూర్తుల, పిండి రాధ కృష్ణ, నిడదవోలు శ్రీనివాసు, అంబటిరాజు, సురేష్, చిరంజీవి పాల్గొన్నారు.

అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు వద్దు

- పవన్, బుచ్చిబాబులను ఆదర్శంగా తీసుకోవాలి
- కాపు ఉద్యమ నాయకుడు త్సవటపల్లి

విశాలాంధ్ర - అమలాపురం : గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం చేయదన్న ఆశాభావం తనకు ఉందని కాపు ఉద్యమ నేత త్సవటపల్లి నాగ భూషణం అన్నారు. గతంలో అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు అధికంగా ఉండడం మూలంగా అవినీతి పరాకాష్టకు చేరిందని దుయ్యబట్టారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు అధికారుల నుండి లంచాలు దండుకుని పోస్టింగులు ఇచ్చే వారిని, అంతేకాక వారికి టార్గెట్లు పెట్టి పిండుకునే వారిని ఆయన విమర్శించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాను చేపట్టిన శాఖల్లో అవినీతిని దరిచేరకుండా చర్యలు తీసుకుంటున్న వైనం మిగతా వారికి ఆదర్శం కావాలన్నారు. అప్పుడే జీరో బడ్జెట్ రాజకీయం సాధ్యపడుతుందన్నారు. తన సొంత ఆస్తులను సైతం అమ్ముకుని తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం పవన్ కళ్యాణ్ నిలబడ్డారన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కూడా నిజాయితీపరుడుగా పేరు తెచ్చుకున్నారు. ఆయన తన నియోజకవర్గంలో పనిచేసే అధికారులపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు తీసుకుని వచ్చేవారు కాదు. పార్టీకి తనకు చెడ్డ పేరు తీసుకురావద్దని మాత్రం అధికారులను హెచ్చరించేవారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బుచ్చి బాబు అడిగిన ఏ పని నైనా కాదనే వారు కాదు. ఆయనపై సీఎంకు అంత నమ్మకంఉంది. త్వరలో జరగబోయే అధికారుల బదిలీ వ్యవహారాల్లో నిజాయితీగా పనిచేసే అధికారులకు భూషణం సూచించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలోని మంత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను ఆదర్శంగా తీసుకుని సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం వచ్చిందన్న ఆలోచనను ప్రజల మెదడులో నాటుతున్నారు. ఇదే విధానం రాబోయే ఎన్నికల వరకు కొనసాగించినట్లయితే ఆ తర్వాత గెలుపులు అవే వస్తాయని నాగ భూషణం అభిప్రాయపడ్డారు.

కొత్త చట్టాలను నిలుపుదల చేయాలి

'ఐలాజ్' డిమాండు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రస్తుతం అమలులో ఉన్న భారతీయ శిక్షా స్మృతి 1860, భారతీయ సాక్ష్యాధారాల చట్టం 1872, భారతీయ నేర విధాన స్మృతి/సంహిత 973 రద్దవనున్నాయి. వాటి స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినియం 2023 అనే మూడు కొత్త నేర చట్టాలు జూలై1 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ కొత్త చట్టాలలోని పలు నిబంధనల రాజ్యాంగబద్ధతపై అనుమానాలు వ్యక్తమవుతున్న దృష్ట్యా వాటిపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, నేర దర్యాప్తు సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దేశ పౌరులు సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉందని, వెంటనే ఈ నేర న్యాయ చట్టాల అమలును నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఐలాజ్ డిమాండ్ చేసింది. ఐలాజ్ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఆదివారం ప్రత్తిపాడులో ఐలాజ్ ఆఫీసు వద్ద ఐలాజ్ శ్రేణులు ఈ నేర న్యాయ చట్టాల అమలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ మూడు కొత్త నేర చట్టాలను అమలు పరచనుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ మూడు చట్టాలు జూలై 1,2024 నుంచి అమలులోకి రానున్నాయని, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, ముఖ్యంగా వాక్ స్వాతంత్ర్యం, సమావేశమయ్యే హక్కు, సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు, నిరసన ప్రదర్శనలు చేసే హక్కు, ఇంకా ఇతర పౌర స్వేచ్ఛలను మరియు ఆర్టికల్ 14,21లను హరించనున్నాయని, రాజ్యాంగాన్ని కాపాడవలసిన చట్టాల్నే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా తయారు చేశారని, ఈ కారణంగానే ఈ కొత్త చట్టాలను న్యాయవాదులు, దర్యాప్తు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం, మరీ ముఖ్యంగా దేశ పౌరులు సమగ్రంగా చర్చించేందుకు ఒక అవకాశం కల్పించాలని ఐలాజ్ అభిప్రాయపడుతుంది. అన్ని వర్గాలతో చర్చించిన తర్వాతే ఈ చట్టాలు అమలు చేయాలని అప్పటివరకు నిలుపుదల చేయాలని ఐలాజ్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బుగత శివ, అవసరాల దేవి, పిల్లా రాజు, బండారు నరసింహ రావు, బత్తిన సింహాచలం, కందా నానాజీ, చిట్టిమూరి రాఘవ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సుంకటరేవులో ఎలక్ట్రిక్ స్కూటీ ఏజెన్సీ ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం సంకటరేవులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి సాయి ఎలక్ట్రిక్ స్కూటీ ఏజెన్సీ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఎలక్ట్రిక్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. షోరూం యజమాని టీవీ సత్యనారాయణ ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే స్వయంగా స్కూటీని నడిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేననాయకులు, కార్యకర్తలు, స్థానికులు,యువత పాల్గొన్నారు.

రెండే రెండు నిమిషాలు ...

ఇద్దరు నిరుద్యోగులకు నిరాశ

విశాలాంధ్ర - యానాం : పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం హెూంగార్డుల రాతపరీక్ష నిర్వహించారు. సకాలంలో పరీక్షా కేంద్రానికి రాకపోవడంతో హెూంగార్డులు వ్రాత పరీక్షలకు అనుమతించని అధికారులు. రెండే రెండు నిమిషాలు ఇద్దరు నిరుద్యోగులకు నిరాశను మిగిల్చింది.కాలం ఎంతో విలు వైనదని పెద్దలు ఊరుకనే అనలేదు. ఇది పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కాదు. ఇప్పుడు రాయకపోతే సప్లమెంటరీల్లో రాసుకుందాం అనడానికి ఇది ఉద్యోగ ఎంపిక పరీక్ష మరల నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందో అప్పటికి వారికి అర్హత వయస్సు ఉండేదేవుడో అన్న పరిస్థితి రెండు నిమాషాలు ఆలస్యం కావడంతో ఉద్యోగ ఎంపిక రాత పరీక్షలకు అనుమతించలేదు. ఈ సంఘటన పుదుచ్చేరిలో నిర్వహిస్తున్న హెూంగార్డులో వ్రాత పరిక్షలో చోటుచేసుకుంది. ఈపరీక్షకు యానాంకు చెందిన ఇద్దరు అనుమతించలేదు. లోనికి అనుమతి కోసం వారు ఎంత ప్రదేయపడినా అధికారులు కనికరించకపోవడంతో వారు గేటువద్దే కన్నీరు మున్నీరయ్యారు. పుదుచ్చెరి పోలీస్ శాఖ గత సంవత్సరం అక్టోబరు నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 120 పోస్టులకు (యానాం 25) నోటిఫికేషన్ జారీచేసిన పక్రియలో ఇప్పటికి అభ్యర్థులు గ్రౌండ్ నిర్వహించి వ్రాతపరీక్షలకు ఆభ్యర్థులను ఎంపిక చేశారు. వీరు వ్రాతపరీ క్షను నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల నేపథ్యంలో వాటిని వాయిదా వెయ్యడంతో 30వ తేది అదివారం నిర్వహించారు. వ్రాత పరీక్ష రాసేందుకు యానాం నుండి పుదుచ్చురి పయానమై వెళ్లారు. అయితే వీరిలో మెట్టకురు చెందిన ఇద్దరు అభ్య ర్థులు పరీక్ష కేంద్ర చెరుకునే సమాయానికి రెండు నిమిషాలు అలస్యం కావడంతో లోనికి అనుమతించలేదు. వారు కన్నీరు మున్నీరు అయ్యారు.